
# మ్యాక్సీ డ్రెస్

*మ్యాక్సి డ్రెస్ ఎలా తయారు చేయాలో నేర్చుకుందాం*

















## కావాల్సిన మెటీరియల్

45 అంగుళాల వెడల్పు గల నాలుగు మీటర్ల ఫ్యాబ్రిక్
మ్యాక్సి డ్రెస్ టెంప్లేట్స్, వీటిని మీరు మా వెబ్ సైట్ www.ushasew.com నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
చాక్ పీస్
కత్తెర
మ్యాచింగ్ దారం
పిన్నులు
ఇంకా ఉషా జానోమ్ గేదరింగ్ ఫుట్


ఫ్రంట్, బ్యాక్, యోక్ ఇంకా స్లీవ్ లాంటి ఎన్నో ముక్కలను ఎలా కట్ చేయాలో నేర్చుకుందాం, యోక్ ని డ్రస్ ఫ్రంట్ పీస్ కి ఎటాచ్ చేయాలి, బ్యాక్ పీస్ ని ఫ్రంట్ కి కుట్టుకోవాలి, నెక్ లైన్ ని కుట్టుకోవాలి, స్లీవ్ ని జోడించి, ఇంక చివర్గా పక్కలవైపు కుట్టాలి, చేతులకి, బాటమ్ కి చేతిపని చేయాలి. మరి మీరు సిద్ధమా?


## స్టెప్ 1 : టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్

మీకు నచ్చిన ఒక ఫ్యాబ్రిక్ ని తీసుకుని, దాన్ని ఈ వీడియోలో చూపించినట్టుగా పొడవు ప్రకారం సగానికి మడుచుకోవాలి. ఇప్పుడు www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకున్న బ్యాక్ టెంప్లేట్ ని ఫ్యాబ్రిక్ మీద పెట్టి కొన్ని బీడెడ్ పిన్నులతో అది కదలకుండా గుచ్చుకోండి. టెంప్లేట్ సైడ్ మడత మీద కనిపించేదాన్ని ఫ్యాబ్రిక్ మడత మీద ఉండేలా చూసుకోవాలి. తర్వాత, ఒక చాక్ పీస్ తో పిన్నులు పెట్టిన ఫ్యాబ్రిక్ మీద ట్రేస్ గీసుకోవాలి. ఇది అయ్యాక, కత్తెర తీసుకుని ట్రేస్ చేసిన పాటర్న్ పక్కనే జాగ్రత్తగా కత్తిరించుకోవాలి. దీన్ని పక్కన పెట్టుకోండి.

ఇప్పుడు మిగిలిన గుడ్డముక్కని తీసుకుని మిగిలిన ముక్కల్ని కట్ చేసుకోవాలి. ముప్పావు వంతు గుడ్డని మడిచి దానిమీద ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా యోక్ టెంప్లేట్ ని పెట్టుకోవాలి. ఆ తర్వాత దానికి పిన్నులను పెట్టుకుని, ట్రేస్ చేసుకోవాలి. ఇక పిన్నులు తీసేయండి, కట్ చేస్తున్నప్పుడు కదలకుండా ఉండటానికి ట్రేస్ లైన్ వెంట కట్ చేయడానికి ముందు గుడ్డకి మళ్ళీ పిన్నులు పెట్టుకోండి.

ఇప్పుడు గుడ్డని వీడియోలో చూపించినట్టుగా మడుచుకోండి, మళ్ళీ దాని మీద యోక్ టెంప్లేట్ ని పెట్టుకోవాలి. ఇంకో యోక్ కి కూడా ఇదే పద్ధతిని రిపీట్ చేయాలి. ఇప్పుడు మీదగ్గర రెండు యోక్ ముక్కలుంటాయి.

















తర్వాత మనం ఫ్రంట్ టెంప్లేట్ తీసుకుని దాన్ని మిగిలిన గుడ్డ మీద పెట్టుకోవాలి. మడత పెట్టిన సైడ్ మడిచిన గుడ్డ భాగం మీదకి వచ్చేలా చూసుకోవాలి. ఆ తర్వాత పిన్ పెట్టుకుని, టెంప్లేట్ ని ట్రేస్ చేసుకోవాలి. ఇక్కడ కొంచెం జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే టెంప్లేట్ మీద సూచించినట్టుగా మీరు ఒక గాడిని పెట్టుకోవాలి. అది అయ్యాక, ఒక కత్తెర తీసుకుని, మార్కింగ్ పక్కనుంచి కట్ చేసుకోవాలి.

చివరగా, మనం రెండు స్లీవ్ ముక్కలని కట్ చేసుకోవాలి. పిన్నులు పెట్టే ప్రక్రియని, ట్రేసింగ్ ని కొనసాగించండి, పిన్నులు తీసి ఆ తర్వాత చివరగా గుడ్డని కట్ చేసుకోవాలి

## స్టెప్ 2, కుచ్చెళ్లు పెట్టటం ద్వారా ఫ్రంట్ ముక్కల్ని సిద్ధం చేసుకోవాలి, ఫ్రంట్ ఫ్యాబ్రిక్ కి యోక్స్ ని అటాచ్ చెయ్యాలి

ఫ్రంట్ పీస్ కి మార్కులు పెట్టుకోవటం మర్చిపోకండి, కత్తెరతో గాడులు పెట్టుకోవాలి, పిన్నులు పెట్టిన భాగానికి కుచ్చెళ్ళు పెట్టుకోవాలి. అలా చేయడానికి ఉషా జనోమ్ వండర్ స్టిచ్ సూయింగ్ మెషిన్ కి ఉన్న ఏ ఫూట్ ని తీసేసి, దానికి బదులు ఉషా జనోమ్ గేదరింగ్ ఫీట్ ని పెట్టుకోవాలి. త్రెడ్ టెన్షన్ డయల్ ని గరిష్టంగా పెట్టుకోండి అంటే 9 ఉంటే అందులోనే పెట్టుకోండి, స్టిచ్ లెంగ్త్ ని 3.5 లో పెట్టుకుని కుట్టటం మొదలుపెట్టండి. దారాలు అదనంగా ఉంటే కట్ చేసుకోవాలి. పూర్తయ్యాక మీ గేదర్స్ ఈ విధంగా ఉండాలి. ఇప్పుడు, యోక్ రెండు ముక్కలను తీసుకుని, వాటిని సగానికి మడుచుకోండి, ఇక్కడ చూపిస్తున్నట్టుగా మధ్యలో ఒక గాడి పెట్టుకోండి. రెండిటికి ఇలాగే చేసుకోవాలి. అలాగే మనం ముందు భాగాన్ని సగానికి మధ్యలో మడుచుకోవాలి, మధ్యలో ఒక గాడి పెట్టుకోవాలి, ముక్కల్ని మ్యాచ్ చేసేటప్పుడు ఇది మనకి ఉపయోగపడుతుంది.

అది అయ్యాక, ఒక యోక్ ముక్కని తీసుకుని మధ్యలోని గాడులతో మ్యాచ్ చేసి, దాన్ని వీడియోలో కనిపిస్తున్నట్టుగా ఫ్రంట్ ముక్క పైన సరైన సైడ్ సరైన వైపుకి కనిపించేలా పెట్టండి, ఆ తర్వాత ఇంకో ముక్కని తీసుకుని, మధ్యలోని గాడులని మ్యాచ్ చేసి, ఫ్రంట్ ఫ్యాబ్రిక్ కింద పెట్టాలి, అక్కడ యోక్ రైట్ సైడ్ ఫ్రండ్ ఫ్యాబ్రిక్ రాంగ్ సైడ్ వైపు ఉండాలి.  ఈ మూడు ముక్కలని ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా సరిగ్గా పెట్టి పిన్నులు పెట్టుకోవాలి.

వీటిని ఒకసారి చూద్దాం, యోక్ లోని పాయింట్ సెక్షన్ భుజం భాగం, ఇంక ఇదేమో ఆర్మ్ హోల్/చంక భాగం. భుజాలను మ్యాచ్ చేసుకుని, రెండు ఆర్మ్ హోల్స్/చంకలకి పిన్ పెట్టుకోవాలి. ఇదే విధంగా మిగిలిన అన్ని చోట్లా పిన్నులుపెట్టుకోవాలి, ఇది కొంచెం ట్రిక్కీగా ఉండొచ్చు, అందుకని జాగ్రత్తగా చేయాలి. వాటికి పిన్నులు పెట్టిన తర్వాత, మీ ఫ్రంట్ పీస్ చూడ్డానికి ఈవిధంగా ఉండాలి. దీన్నే యోక్ అంటారు.

ఇప్పుడు మళ్ళీ మన మెషిన్ దగ్గరకు వెళ్ళి, వీటన్నిటినీ కలిపి కుట్టాలి, మనం ఇంతకుముందే ఏ ఫూట్ తో గేదరింగ్ ఫూట్ పెట్టాం. ఇప్పుడు ప్రెస్సర్ ఫూట్ అంచుతో రౌండ్ యోక్ ని అలైన్ చేసి, కుట్టటం మొదలుపెట్టాలి, కుట్టేటప్పుడే బీడెడ్ పిన్నులను తీసేయాలి. మీ పూర్తైన కుట్లు ఈ విధంగా ఉండాలి.







## స్టెప్ 3: ముందు ఇంక వెనుక ముక్కలని కలపడం

ఇప్పుడు మీరు వెనుక ముక్కని తీసుకుని ముందు భాగం మీద దాన్ని పరవాలి, సరైన వైపు పైకి వచ్చేలా భుజాలను మ్యాచ్ చేయాలి. అక్కడ వాటికి పిన్నులు పెట్టుకుని, వాటిని కలిపి కుట్టటం మొదలుపెట్టాలి. మొదట్లో రివర్స్ కుట్టు వేయటం మర్చిపోకూడదు, అలాగే చివర్లో కుట్టు గట్టిగా ఉండటానికి అలాగే వేయాలి. మిగిలిన దారం పోగుల్ని కత్తిరించుకోవాలి. ఇంకో భుజానికి ఇదే విధంగా రిపీట్ చేయాలి.











## స్టెప్ 4: నెక్ లైన్ ఫినిషింగ్

ఇప్పుడు నెక్ లైన్ విషయానికొద్దాం. ఇదే ఫ్యాబ్రిక్ నుంచి ఒక అంగుళం బియాస్ స్ట్రిప్ ని కట్ చేసుకోండి. మీరు ఎంచుకున్న ఫ్యాబ్రిక్ నుంచి బియాస్ స్ట్రిప్ ని ఎలా కత్తిరించుకోవాలో తెలుసుకోవటానికి www.ushasew.com లో ఉన్న టెంట్ డ్రెస్ వీడియోని చూడండి. టైం ఆదా చేయటానికి మనం ఇంతకుముందే ఒకటి చేసి ఉంచుకున్నాం. దాన్ని సగానికి మడుచుకుని, ఫ్యాబ్రిక్ సరైన వైపు ఉన్న నెక్ లైన్ కి దాన్ని మ్యాచ్ చేసుకోవాలి. స్ట్రిప్ ఓపెన్ ఎండ్స్ మీరు కుట్టబోయే చోట పైన ఉండాలి. మొత్తం కుట్టేసి, ఏదైనా ఎక్స్ట్రా క్లోత్ మిగిలితే దాన్ని కట్ చేసుకోండి. చివరిగా మీరు వేసిన కుట్టు ఈవిధంగా కనిపించాలి. బియాస్ స్ట్రిప్ మొదట్లో మడిచి, నీట్ లుక్ కోసం చివర్ని దానిపైన ఓవర్ ల్యాప్ చేయాలి. నైస్ ఫినిష్ ఇవ్వడానికి పైకి కనిపించే దాని అంచు మీద కుట్టు వేయాలి. అది అయ్యాక, ఇక్కడ చూపిస్తున్నట్టుగా నెక్ లైన్ లో ప్లాష్లు పెట్టుకోవాలి, దీనివల్ల సర్కిల్ చదునుగా ఉండి, నెక్ రౌండ్ సరిగ్గా కుదురుకుంటుంది. ఈ దశ పూర్తయ్యాక, వీడియోలో చూపించినట్టుగా బియాస్ స్ట్రిప్ ని లోపలికి మడుచుకుని, ఆ మడతపైన కుట్టు వేయాలి. ఇలాగే నెక్ లైన్ చివరివరకూ కుట్టాలి, ఆ తర్వాత దారం ఏమైనా మిగిలి ఉంటే కత్తిరించుకోవాలి.

శభాష్! మన నెక్ లైన్ పూర్తైంది, ఇప్పుడు మనం స్లీవ్స్ విషయానికొద్దాం.





## స్టెప్ 5: స్లీవ్స్ ని తగిలించటం

మీ స్లీవ్స్ ని తీసుకుని, వాటిని సగానికి మడుచుకుని, మధ్యలో ఒక గాటు పెట్టుకోండి. డ్రెస్ ముందువైపుకి, వెనకకి స్లీస్ మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి. ఈ మధ్య గాట్లని భుజాల ముక్కల జాయింట్స్ కి మ్యాచ్ అయ్యేలా చూసుకోవాలి. అందుకు, ఈ వీడియోలో చూపించినట్టుగా స్లీవ్ కి పిన్నులు పెట్టుకోవాలి. ఇలాగే రెండు స్లీవ్స్ కి చేయాలి. మెటీరియల్ కి పిన్నులను పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. పెట్టేసారా? ఇక కుట్టటం మొదలుపెడదాం.

ప్రెస్సర్ ఫూట్ అంచుతో పిన్ చేసిన అంచుని అలైన్ చేసుకుని, కుట్టటం మొదలుపెట్టాలి. కుడుతూ ఉండేటప్పుడే పిన్నులు తీయటం మర్చిపోకండి.

ఇదే ప్రక్రియని ఇంకో వైపుకి కూడా రిపీట్ చేయాలి. అది అయ్యాక, స్లీవ్ జాయినింగ్ అంచుల్లోంచి పోగులు ఏవీ ఊడకుండా మనం దానికి జిగ్ జాగ్ కుట్టు వేసుకుందాం. ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని సి కి, కుట్టు పొడవుని 1.5 కి సెట్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టండి





జిక్ జాగ్ కుట్టు వేసుకున్నాం కాబట్టి దీనికి మళ్ళీ రివర్స్ కుట్టు వేసుకోవాల్సిన అవసరంలేదని గుర్తుపెట్టుకోండి. ఇదే విధంగా రెండువైపులా చేయాలి. ఇది చూడ్డానికి రెండు పనుల్లా ఉండొచ్చు కానీ అలా చేయటం వల్ల ఉపయోగం ఉంటుంది.

మన ఫినిష్ కుట్లు ఈవిధంగా ఉంటాయి. బాగున్నాయికదా!




## స్టెప్ 5 – సైడ్ సీమ్  ఇంకా హెమ్ లైన్ ని పూర్తి చేయటం


తరువాత మనం చేయాల్సిన పని సైడ్ సీమ్. వీడియోలో చూపిస్తున్నట్టుగా ఫ్యాబ్రిక్ ని సగానికి మడుచుకోవాలి,  అప్పుడే అది డ్రస్ లా ఉంటుంది. ఇక మనం రెండువైపులా పాయింటెడ్ ఏరియాస్ మీద కుడదాం, డ్రస్ స్లీవ్స్ కి, బాటమ్ కి హెమ్మింగ్ చేయాలి. ఇక అది మొదలుపెడదాం.

ముందు ప్రెస్సర్ ఫూట్ తో సైడ్ సీమ్ ఏరియాని, స్లీవ్ ని అలైన్ చేసుకోండి, కానీ అంతకుముందు బారు కుట్లు కోసం ప్యాటర్న్ సెలక్టర్ డయల్ ని ఏ కి, కుట్టు బారుని 2.5 కి సెట్ చేసుకోవాలి. కుట్టటం మొదలుపెట్టి చివరి వరకూ కుట్టాలి. దీన్ని నెమ్మదిగా, స్థిరంగా చేయాలి. చివరికి వచ్చేసరికి రివర్స్ కుట్లు వేయటం మాత్రం మర్చిపోకండి, అప్పుడు కుట్లు గట్టిగా ఉంటాయి. ఆ తర్వాత ఇంకోవైపుకి కూడా ఇదే విధంగా కుట్టాలి.



అది అయ్యక, మిగిలిన దారాలను కట్ చేసుకోండి రెండువైపులా సైడ్ సీమ్స్ కి జిగ్ జాక్ చేసుకోండి. ఈవీడియో కోసం టైం ఆదా చేసుకోవటానికి, మేము ముందే ఈ స్టెప్ చేసాం. కానీ ఈ డ్రెస్ పూర్తి చేయటానికి కీలకమైన దీన్ని మీరు మిస్ చేయకూడదని చూపిస్తున్నాం.



ఇంకిప్పుడు స్లీవ్స్ కి హెమ్ చేసుకోవాలి. దాని కోసం స్లీవ్ ని పావు అంగుళం చొప్పున రెండుసార్లు మడుచుకుని, దానిపైన బారు కుట్టు వేసుకోవాలి. స్లీవ్ మొత్తం కుట్టుకోవాలి, కుట్టేటప్పుడు సరిచేసుకోవాలి. దారాన్ని కట్ చేసుకోండి ఇదే విధంగా ఇంకోవైపుకి కూడా చేయాలి. మీ ఫైనల్ స్టిచ్చెస్ ఈవిధంగా ఉండాలి.



అది అయ్యాక, డ్రెస్ బాటమ్ కి రావాలి, స్లీవ్స్ కి మడిచినట్టుగానే దీనికీ పావు అంగుళం చొప్పున రెండుసార్లు మడిచి అన్నివైపులా కుట్టాలి. మీ ఫైనల్ స్టిచ్చేస్ ఈ విధంగా ఉండాలి. రీక్యాప్ కోసం, మనం సైడ్ సీమ్స్ కుట్టాం, స్లీవ్స్ హెమ్ చేసాం, డ్రస్ బాటమ్ హెమ్ చేసాం. దీనితో, కుట్టటం పూర్తి చేస్తున్నాం.

ఇది ఎంతో అందంగా ఉందికదా? దీన్ని మనం షాపింగ్ కోసం, నైట్ మూవీ కోసం, బ్రంచ్ కోసం వేసుకోవచ్చు. మిగిలిన వాటితోపాటు తీరుబడి రోజుల్లో వేసుకోవచ్చు. పెద్దగా ప్రయత్నించకుండానే ఇది సూపర్ స్టైలిష్ గా కనిపిస్తుంది. ఈ డ్రస్ గురించి మీరేమనుకుంటున్నారో మాకు చెప్పండి.